క్లుప్తంగా

మాదకద్రవ్యాలతో భవిష్యత్తు అంధకారం



మాట్లాడుతున్న జడ్జి సాయిసుభాష్

ఎమ్మిగనూరుటౌన్ : మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంతో భవిష్యత్ అంధకారం అవుతుందని, విద్యార్థులు వాటిజోలికి వెళ్ల వద్దని జూనియర్ సివిల్ జడ్జి సాయిసుభాష్ సూచించారు. గురువారం పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆదోని కోర్టు జడ్జి అర్చన, పట్టణ సీఐ సుదర్శన్‌రెడ్డి, స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురురాజా రావు పాల్గొన్నారు.

ఉరుకుందలో భక్తుల సందడి



ఆలయం వద్ద పోటెత్తిన భక్తులు

కౌతాళం: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా రెండో గురువారం ఉరుకుంద ఈరన్నస్వామిని దర్శించుకోవడానికి ఉదయం నుంచే భక్తులు వేలాదిగా తరలిరావడంతో ఉరుకుంద క్షేత్రంలో సందడి నెలకొంది. గురువారం స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా సెలవు రోజు కలిసి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో తెల్లవారు జామున 3గంటల నుంచి దర్శనానికి వదిలారు. క్యూలైన్లు భక్తులతో నిండిపోయి దేవాలయం వెలుపల నిలబడి స్వామిని దర్శించుకోవడం కనిపించింది. స్వామిని దర్శించుకుని నైవేద్యం సమర్పించడానికి భక్తులు బుధవారం రాత్రి నుంచే తరలివచ్చారు.

వైభవంగా చింతలాముని, నల్లారెడ్డి చిన్న దశిమి వేడుకలు



స్వామి వారి అశ్వాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

గోనెగండ్ల : మండల కేంద్రం గోనెగండ్లలో వెలసిన శ్రీశ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వామి చిన్న దశిమి వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. దశిమి వేడుకలు తెల్లవారు జామున దేవాలయ అర్చకులు, పీఠాధిపతులు, స్వాముల వారిని వెండి ఆభరణలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. తెల్లవారు జామున స్వామి అశ్వాన్ని ఓబులేషు స్వామి దేవాలయం నుంచి చింతలాముని, నల్లారెడ్డి దేవాలయం వరకు భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. అలాగే ఉత్సవ విగ్రహాలను పల్లకీలో మేళతాళలతో ఊరేగించారు.

ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి మూడు సేవాపథకాలు

ఎమ్మిగనూరుటౌన్: ఉత్తమ సేవలందించినందుకు గాను స్థానిక మున్సిపాలిటీలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులు ఉత్తమ సేవా పథకాలు అందుకున్నారు. కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ సూర్యబాబు, వార్డు ప్లానింగ్ సెక్రటరీ పి.బడేసాబ్, పంప్ హౌస్ వర్కర్ బి.నాగప్పలు మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ బిందుమాధవ్‌ల చేతుల మీదుగా పురస్కారాలను గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్స వేడుకల్లో వారు అందుకున్నారు. అదేవిధంగా తుంగభద్ర దిగువ కాలువా సబ్‌డివిజన్‌లోని సీకే సెక్షన్ ఏఈగా పనిచేస్తున్న మణికంఠ ప్రశంసాపత్రం అందుకున్నారు.

వీళ్లు మారరు!

మంత్రాలయం : స్వయాన సబ్ కలెక్టర్ హెచ్చరించినా.. భక్తులు నిలదీస్తున్నా.. వీరు మాత్రం మారరు. దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ఇదీ ఉరకుంద ఈరన్న స్వామి క్షేత్రంలోని అర్చక స్వాముల తీరు. నారికేళాలు కొనడమే భారమైతే.. టెంకాయ కొట్టేందుకు సైతం పైసలు దండుకుంటున్నారు. టెంకాయకు రూ.10 చొప్పున వసూలు చేసుకుంటున్నారు. స్వాములు ఇలా వసూలు చేసుకుని చాటలను నింపుకుంటున్నారు. కనుల ముందే వసూళ్లు సాగినా అధికారులు పట్టించుకోలేదు.

పార్టీలకు అతీతంగా కలిసి శ్రమిద్దాం

ఆదోని టౌన్: రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి శ్రమిద్దాం.. ఆదోని మున్సిపాలిటీని మోడల్‌గా తీర్చిదిద్దుదామని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పిలుపునిచ్చారు. మన ఊరు, మన పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవడం మనందరి బాధ్యత అని, ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మున్సిపాలిటిలో ప్రొటోకాల్ పాటించాలని కమిషనర్‌కు సూచించారు. వార్డు కౌన్సిలర్, చైర్మన్, మున్సిపల్ చైర్మన్, గ్రామస్థాయిలో వార్డుమెంబర్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ తదితర రాజకీయ పదవులు ఉన్న వారిని గుర్తించాలని, ప్రొటోకాల్ ప్రకారమే నడుచుకోవాలన్నారు.

ఊరూరా జెండా పండుగ

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఊరూరా ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల్లో గురువారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఉదయం ఆరు గంటలకే చిన్నారులు జాతీయ జెండాలను చేత బూని భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ స్కూళ్లు, కాలేజీల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలువురు వక్తలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడారు. ఆదోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పెద్దహరివాణంలో స్వాతంత్ర్య సమరయోధుడు క్రాంతి వీరసంగోలి రాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే పార్థసారథి పాల్గొన్నారు. కౌతాళం గ్రంథాయలం వద్ద జెండా ఎగురవేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.

–సాక్షి నెట్‌వర్క్



ఆదోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి, కమిషనర్, చైర్‌పర్సన్, కౌన్సిలర్లు



ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ, అధికారులు



ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు



డీఎస్పీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న డీఎస్పీ సోమన్న



ఎమ్మిగనూరు మున్సిఫ్ కోర్టులో జెండావిష్కరణలో జూనియర్ సివిల్ జడ్జి సాయిసుభాష్



ఎమ్మిగనూరు హమాలి సంఘ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి



ఆదోని ఆర్ట్స్ కళాశాలలో జెండాను ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ



తుంగభద్ర నదిలో పుట్టిలో జాతీయ జెండాలతో పర్యటిస్తున్న కోసిగి తహసీల్దార్ నిత్యానందరాజు



జెండా ఎగురవేయకపోవడంతో బోసిపోయిన కౌతాళం గ్రంథాయలం



కౌతాళం మదీనా మజ్జీద్ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దారు మల్లికార్జునస్వామి, దర్గా ధర్మకర్త



వివిధ సంస్కృతుల వస్త్రధారణలో ఉన్న బాలికల హైస్కూల్ విద్యార్థినులతో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ



గుడేకల్ జెడ్పీ పాఠశాలలో విద్యార్థికి బహుమతి అందజేస్తున్న వై. రుద్రగౌడ్



ఉప్పరహాల్ జెడ్పీ పాఠశాల వద్ద మొక్కలు నాటుతున్న విద్యార్థులు



ఏరిగేరిలో విద్యార్థుల విన్యాసాలు



పెద్దకడబూరులో పని ప్రదేశంలో జెండా పండుగ జరుపుకుంటున్న ఉపాధి కూలీలు



బనవాసి జవహార్ నవోదయ విద్యాలయంలో ఎన్‌సీసీ విద్యార్థుల ఫిరమిడ్ ఆకారంలో ప్రదర్శన



నందవరంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న అధికారులు, సర్పంచ్



ఆదోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చంద్రకాంత్‌రెడ్డి



ఆదోని సీపీఐ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



పెద్దహరివాణంలో క్రాంతి వీరసంగోలి రాయన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పార్థసారథి



ఆదోని విద్యుత్ డీఈ కార్యాలయం వద్ద గాంధీ, అంబేద్కర్ చిత్రపటాల వద్ద అధికారుల నివాళి



ఆదోని మార్కెట్‌యార్డులో జెండాకు సెల్యూట్ చేస్తున్న సెక్రటరీ రామ్మోహన్‌రెడ్డి



వివిధ వేషధారణలో విద్యార్థులు, పావురాలను ఎగురవేస్తున్న ఆదోని మిల్టన్ పాఠశాల సిబ్బంది



ఆదోని ఎల్ఐసీ కార్యాలయంలో జెండాను ఎగర వేస్తున్న బ్రాంచ్ మేనేజర్



మంత్రాలయం ఎంపీడీవో కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు



కోసిగి ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండావందనం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కోసిగిలో స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలను ఊరేగిస్తున్న చిన్నారులు



ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద జాతీయ జెండాలతో కోసిగి తహసీల్దార్, అధికారులు



కౌతాళం పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ మంజునాథ్, సిబ్బంది జెండా వందనం



పెద్దకడబూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జెండాను ఎగరవేసిన ఎంపీపీ శ్రీవిద్య



పెద్దకడబూరు మండలం చిన్నకడబూరు సమీపంలో కొండపై జెండాను ఎగురవేసిన యువకులు, బాలలు



జాతీయ నాయకులు వేషధారణలో పెద్దకడబూరు చిన్నారులు



ఎమ్మిగనూరులో జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ గొల్ల కేశన్న, ఎంపీడీఓ బంగారమ్మ



గోనెగండ్ల ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ టీ. నసురుద్దీన్



నందవరం ఎంపీడీవో కార్యాలయంపై జెండా ఎగురవేసిన ఎంపీపీ లక్ష్మీదేవమ్మ

డాక్టర్‌కు ఉత్తమ సేవా పురస్కారం

కోసిగి: కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేస్తున్న మనోజ్‌కుమార్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో అత్యధికంగా సురక్షిత ప్రసావాలు చేయడం, గ్రామాల్లో విస్తృతంగా వైద్య సేవలు అందిస్తుండటంతో ఆయన ఉత్తమ సేవాపురస్కారానికి ఎంపికయ్యారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ బిందుమాధవ్‌ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

చర్చికి గ్రానైట్ విరాళం

కౌతాళం: మండల పరిధిలోని పొదలకుంట చర్చికి ఎమ్మెల్యే తనయుడు ధరణిరెడ్డి గ్రా నైట్‌ను విరాళంగా అందజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఆయనను గ్రామస్తులు చర్చి నిర్మాణానికి సహకారం కోరారు. ఇచ్చిన హామీ మేరకు ఆయన గతంలోనే లారీ లోడ్ సిమెంటును చర్చి నిర్వాహకులకు అందజేశారు. గురువారం గ్రానైట్ బండల లోడ్‌ను పంపారు. నిర్వహకులు, గ్రామ పెద్ద లు ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి కుంటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

వరుణుడి కరుణ కోసం తుంగాజలంతో పూజలు

నందవరం : వరుణుడు కరుణించి వర్షాలు కురిపించాలని మండల కేంద్రాలనికి చెందిన ప్రజలు తుంగాజలాలతో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందవరం మండల కేంద్రంలో మల్లికార్జున స్వామికి 10 రోజుల పాటు 101 బిందెలతో గ్రామస్తులు జలాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. 11వ రోజు గురువారం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాదయాత్రతో గంగవరంలోని తుంగభద్ర నదికి వెళ్లి పుణ్యస్నానాలు ఆచారించి ప్రత్యేక పూజలు గావించారు. 101 బిందెలతో పవిత్ర తుంగాజలాల తీసుకొచ్చిన భక్తులకు గ్రామస్తులు మేళాతాళలతో స్వాగతం పలికారు. అనంతరం చిన్నారులు కలశాలతో పూర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి మల్లికార్జున స్వామి, గ్రామ దేవతలకు జలాభిషేకాలు, విశిష్ట పూజలు గావించారు. కార్యక్రమంలో మల్లికార్జున స్వామి ఆలయ పూజారి శివప్ప స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.



కలశాల్లో తుంగాజలాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

ఉరుకుందలో తొలగిన హారతి తట్ట

సాక్షి ఎఫెక్ట్

మంత్రాలయం : ప్రముఖ ఉరుకుంద ఈరన్న స్వామి క్షేత్రంలో ఎట్టకేలకు హారతి తట్ట తొలగింది. ఆదోని సబ్ కలెక్టర్ అక్షింతలతో ఆలయ అధికారులు మేల్కొన్నారు. శ్రావణ మాసోత్సవాల సందర్భంగా ఆలయంలో మూడు దర్శన క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ప్రతి క్యూలైన్‌తో అర్చకులు హారతులు పట్టేవారు. ఉరుకుందలో జరుగుతున్న ఈ తంతుపై ఈనెల 12వ తారీఖున 'ఉరుకుందలో తట్టా రాజకీయం' శీర్షికతో కథనం ప్రచురించిన విషయం విధితమే. ఈ వ్యవహారంపై బుధవారం సబ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆలయ అధికారులను పిలిపించి మందలించారు. దీంతో గురువారం ఆలయంలో నిర్వహిస్తున్న అర్చకుల హారతుల తట్టాలను పూర్తిగా తొలగించారు. ఆలయం బయట ఉన్న బసవన్న ఆలయంలోనూ తట్టను తీయించారు. కేవలం హారతి గరిటెలను మాత్రమే ఉంచారు.

19 నుంచి మంగరాయ సన్నిధిలో ఆరాధనోత్సవాలు

ఆదోని అర్బన్: పట్టణ శివారులోని మంగరాయ ఆంజనేయస్వామి సన్నిధిలో మంత్రాలయం మఠం శ్రీ రాఘవేంద్రస్వామి వారి 353 ఆరాధన మహోత్సవాలు జరుగుతాయని ఆలయ మేనేజర్ కొప్రేష్ గురువారం తెలిపారు. మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థ శ్రీపాదులవారి ఆదేశాల మేరకు ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు ఆరాధన మహోత్సవ పూజలు సన్నిధిలో జరుగుతాయన్నారు. 19న రుగ్వేది యజుర్వేది నిత్య నూతన ఉపకర్మ పూజలు, సామూహిక శ్రీ సత్యనారాయణవ్రతం, ధ్వజారోహణం, గోపూజ, ధన ధాన్య శాఖ పూజ, స్వస్తివాచకం, హారతి ఉంటాయన్నారు. అదేవిధంగా ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు నిర్మల్యవిసర్జనం, అష్టోత్తర పారాయణ, క్షీరాభిషేకం, ఫల పంచామృతాభిషేకం, తులసీ అర్చన, పాదపూజ, కనకాభిషేకం, రథోత్సవం, అలంకార బ్రాహ్మణుల ఆరాధన, అష్టోదకం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

రేపు శనిదోష పరిహార పూజలు

పట్టణంలోని మంగరాయ ఆంజనేయస్వామి సన్నిధిలో శ్రావణమాసం శనివారం శనిత్రయోదశి సందర్భంగా శనిదోషములతో బాధపడుతున్న వారికి శనిదోష పరిహార పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ కొప్రేష్ గురువారం తెలిపారు. ఈ ఏడాది అర్థాష్టమ, అష్టమ, ఏలినాటి శని, శని దోషములతో బాధలు, కష్టాలు, అనారోగ్యం తదితర సమస్యల తో అనుభవిస్తున్న కర్కాటక, కన్య, కుంభ, మీన, మకర, వృశ్చిక రాశులవారికి దోష పరిహార పూజ లు జరుపుతామన్నారు. పూజలు చేయించుకునే వారు 9110731103 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిద్దాం



మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాన్

కౌతాళం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ గుంటూరులో జరుగుతున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుభాన్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన కౌతాళంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం మైనార్టీలపై దాడులు కొనసాగిస్తోందన్నారు. ఇందులో భాగంగానే పార్లమెంట్లో వక్ఫ చట్టాన్ని సవరిస్తూ 40 ప్రతిపాదనలు పెట్టిందన్నారు. ఈ చట్టం చాల దుర్మార్గమైనదని దేశ వ్యాప్తంగా 9.4లక్షల ఎకరాల భూములు కల్గిన మూడవ అతి పెద్ద సంస్థగా వక్ఫ బోర్డు ఉందన్నారు. బిల్లు సవరణ పేరుతో అన్య మతస్తులను వక్ఫ బోర్డులో పెట్టడం వల్ల వక్ఫ లక్ష్యాలను తూట్లు పొడస్తుందన్నారు. సదస్సుకు అందరూ తరలిరావాలని కోరారు. సమావేశంలో దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా చిస్తీ, వివిధ గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.